• వేలిముద్రలు ఇవ్వకున్నా ఐరిస్‌తో ఆధార్
• శత్రు కదలికలపై ఏఐతో ఆర్మీ నిఘా!
• తోటమాలికి 1100కోట్ల ఆస్తి ఇచ్చిన యజమాని
• చైనా మహిళ కంటిలో 60 చిన్నపురుగులు!
• సోషల్ మీడియాతో పెరుగుతున్న అసహనం
..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA


ఉమెన్ ఐపీఎల్‌లో
హైదరాబాదీ త్రిష



వేలంలో 10 లక్షల ధర దక్కించుకున్న క్రికెటర్
సొంతం చేసుకున్న గుజరాత్ జెయింట్స్ › 10


ఆదివారం SUNDAY 10.12.2023 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 10+8+32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 10+8+32 Pages SUNDAY supplement | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 185 ‖ వెల (Price) రూ.8. | ద్వాదశి

ఆదివారం, సూర్యోదయం: 6-35, సూర్యాస్తమయం: 5-42. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం శరద్ రుతువు కార్తిక మాసం కృష్ణ పక్షం తిథి: ద్వాదశి ఉదయం 7-14 వరకు, తదుపరి త్రయోదశి. నక్షత్రం: స్వాతి ఉదయం 11-50 వరకు. వర్జ్యం: సాయంత్రం 5-32 నుంచి రాత్రి 7-10 వరకు. రాహుకాలం: సాయంత్రం 4-17 నుంచి సాయంత్రం 5-41 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-12 నుంచి సాయంత్రం 4-56 వరకు. అమృతకాలం: రాత్రి 3-16 నుంచి తెల్లవారుజామున 4-54 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD
www.ntnews.com /ntdailyonline


## సీఎం వద్దనే కీలక శాఖలు

పురపాలక, పట్టణాభివృద్ధి, జీఏడీ, శాంతి భద్రతలు ముఖ్యమంత్రి రేవంత్ వద్దే

మంత్రులకు శాఖలు కేటాయింపు

భట్టికి ఆర్థికం, విద్యుత్తుశాఖ

గెజిట్‌తోపాటు ఉత్తర్వులు జారీచేసిన రాష్ట్ర సర్కార్

| మంత్రిపేరు | కేటాయించిన శాఖ |
|---|---|
| భట్టి విక్రమార్క | ఆర్థికం, విద్యుత్తు |
| ఉత్తమ్ | నీటిపారుదల శాఖ, సివిల్ సప్లై. |
| రాజనర్సింహ | వైద్య, ఆరోగ్యం, సైన్స్ అండ్ టెక్నాలజీ. |
| వెంకట్‌రెడ్డి | రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ |
| శ్రీధర్‌బాబు | ఐటీ, ఇండస్ట్రీ, అసెంబ్లీ వ్యవహారాలు |
| శ్రీనివాస్‌రెడ్డి | రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ |
| పొన్నం ప్రభాకర్ | రవాణా, బీసీ వెల్ఫేర్ |
| కొండా సురేఖ | అటవీ, దేవాదాయ శాఖ |
| సీతక్క | పంచాయతీరాజ్, స్త్రీ, శిశు సంక్షేమం |
| తుమ్మల | వ్యవసాయ, చేనేత, కో-ఆపరేటివ్ |
| జూపల్లి | ఎక్సైజ్, టూరిజం, సాంస్కృతిక |

› 3



## శాసనసభ స్పీకర్‌గా ప్రసాద్‌కుమార్!

13న నోటిఫికేషన్ జారీ
14న స్పీకర్ ఎన్నిక › 3



## ఒక్క రక్త పరీక్షతో రోగాల గుట్టు రట్టు

భవిష్యత్తులో వచ్చే ఆరోగ్య సమస్యలూ కనిపెట్టొచ్చు › 5
అవయవాల వయసు కూడా



## ఐఐటీయన్లకు నౌకరీ కరువు!

ఐఐటీల్లో పడిపోతున్న క్యాంపస్ ప్లేస్‌మెంట్స్
15 నుంచి 30 శాతం వరకు నమోదైన తగ్గుదల › 5
ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక మాంద్యం వల్లే



## కార్లపై భారీ ఆఫర్లు

2 లక్షల వరకు డిస్కౌంట్ ఇస్తున్న వాహన సంస్థలు
ఏడాది చివర్లో పాత స్టాక్‌ను వదిలించుకోవడానికే.. › 10








ఆరోగ్యశ్రీ పరిమితిని పది లక్షలకు పెంచే పథకాన్ని లాంఛనంగా ప్రారంభిస్తున్న సీఎం రేవంత్



ఉచిత బస్సులో ప్రయాణిస్తున్న మంత్రులు సీతక్క, సురేఖ

# ఆర్టీసీ బస్సు ఫ్రీ

### ప్రారంభించిన సీఎం, డిప్యూటీ సీఎం

రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత ప్రయాణం

ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు పథకం కూడా ప్రారంభం

ఉచిత టికెట్, ఆరోగ్యశ్రీ లోగో, పోస్టర్ ఆవిష్కరణ

బస్సుల్లో సీఎం, మహిళామంత్రుల ప్రయాణం

పాల్గొన్న కొండా సురేఖ, సీతక్క, బాక్సర్ నిఖత్

100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు: రేవంత్

**ఆరోగ్యశ్రీ పథకం వివరాలు**

- ఆరోగ్యశ్రీ కవరేజీ రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంపు
- రాష్ట్రంలో 77.19 లక్షల మందికి ఆరోగ్యశ్రీ కార్డులు
- రాష్ట్రవ్యాప్తంగా 1,310 దవాఖానల్లో ఆరోగ్యశ్రీ సేవలు
- 293 ప్రైవేటు దవాఖానలు, 198 ప్రభుత్వ దవాఖానలు, 809 పీహెచ్‌సీల్లో ఆరోగ్యశ్రీ సేవలు
- ఆరోగ్యశ్రీ కింద అందుబాటులో ఉన్న శస్త్రచికిత్సలు-1,376, వైద్య సేవలు-289

కవాడిగూడ/హైదరాబాద్, డిసెంబర్ 9 (నమస్తే తెలంగాణ): మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్య పథకం 'మహాలక్ష్మి'ని, ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచే రాజీవ్ ఆరోగ్యశ్రీ (చేయూత) పథకాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. శనివారం అసెంబ్లీ వేదికగా మహిళామంత్రులు కొండా సురేఖ, సీతక్క, సీఎస్ శాంతికుమారి, మహిళా బాక్సర్ నిఖత్ జరీన్ తదితరులతో కలిసి సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జెండా ఊపి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని లాంఛనంగా ప్రారంభించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం జారీ చేసే జీరో చార్జీ టికెట్‌ను, ఆరోగ్యశ్రీ లోగో, పోస్టర్‌ను సీఎం ఆవిష్కరించారు. కార్యక్రమంలో భాగంగా అసెంబ్లీ ఆవరణలో మూడు బస్సులు ప్రారంభించారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఉచిత ప్రయాణం అమలులోకి వచ్చింది. అనంతరం బస్సులో ఉన్న మహిళా మంత్రులు, మహిళా అధికారులు, జర్నలిస్టులు, మహిళా నేతలకు జీరో టికెట్ › 3వ పేజీలో

# కొలువుదీరిన కొత్త అసెంబ్లీ

- ముఖ్యమంత్రి సహా మంత్రుల ప్రమాణ స్వీకారం
- వివిధ కారణాలతో 18 మంది గైర్హాజరు
- కాంగ్రెస్, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేల శుభాకాంక్షలు
- సభలో ప్రత్యేక ఆకర్షణగా రామగుండం, బోథ్ ఎమ్మెల్యేలు మక్కన్‌సింగ్ ఠాకూర్, అనిల్ జాదవ్
- 14కు అసెంబ్లీని వాయిదా వేసిన ప్రొటెం స్పీకర్

హైదరాబాద్, డిసెంబర్9 (నమస్తే తెలంగాణ): తెలంగాణ రాష్ట్ర మూడో శాసనసభ కొలువుదీరింది. శనివారం ఉదయం 11 గంటలకు మొదటి సెషన్ ప్రారంభమైంది. ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీ నూతన ఎమ్మెల్యేలతో ప్రమాణం చేయించారు. తొలుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కతో ప్రమాణం చేయించగా, అనంతరం వరుసగా మంత్రులు సీతక్క, దామోదర రాజనర్సింహ, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్‌రావు ప్రమాణ స్వీకారం చేశారు. ఆ తర్వాత ఆంగ్ల అక్షరమాల ప్రకారం › 3వ పేజీలో

• కోలుకుంటున్న కేసీఆర్



దవాఖానలో కేసీఆర్‌ను వాకర్ సహాయంతో నడిపిస్తున్న వైద్యులు

# బీఆర్‌ఎస్‌ఎల్పీ నేతగా కేసీఆర్

### ఏకగ్రీవంగా ఎన్నుకున్న పార్టీ శాసనసభ్యులు

సభాపక్షం ఎంపిక బాధ్యత అధినేత కేసీఆర్‌కు అప్పగింత

అసెంబ్లీకి ప్రత్యేక బస్సులో వెళ్లిన బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు › 2

ముందుగా తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులు

అనంతరం అసెంబ్లీలో ఎమ్మెల్యేలుగా ప్రమాణ స్వీకారం

హాజరు కాలేకపోయిన కేసీఆర్, కేటీఆర్, ఇతర నేతలు

# మా బతుకుదెరువెట్ల?

## కాంగ్రెస్ మొదటి దెబ్బ మా డ్రైవర్లపైనే



రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొన్న ఆటో యూనియన్ నేతలు

'ఉచిత బస్సు ప్రయాణం'తో మా ఉపాధికి గండి

40 లక్షల మంది కార్మికుల జీవితాలపై ప్రభావం

జీవనభృతి కింద నెలకు రూ. 15 వేలు ఇవ్వాలి

రౌండ్‌టేబుల్ మీటింగ్‌లో ఆటో యూనియన్ నేతలు

హైదరాబాద్ సిటీబ్యూరో, డిసెంబర్ 9 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టడం గొప్ప విషయమే అయినప్పటికీ వాహన రంగంపై ఆధారపడిన డ్రైవర్ల బతుకులు రోడ్డున పడే ప్రమాదముందని తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 15 లక్షల మంది డ్రైవర్లున్నారని, కుటుంబాలతో కలిసి 40 లక్షల మంది పరోక్షంగా ఈ రంగంపై ఆధారపడి బతుకుతున్నామని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణంతో ఆటో డ్రైవర్లు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉన్నదని పేర్కొన్నారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శనివారం తెలంగాణ ఆటో మోటార్స్ డ్రైవర్స్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా యూనియన్ నాయకులు › 3వ పేజీలో

# రైతుబంధు కోసం ఎదురు చూస్తున్నరు

డిసెంబర్ 9 నాడే రైతుల ఖాతాల్లో డబ్బు వేస్తామన్నారు

దీనిపై అసెంబ్లీలో ప్రకటన చేస్తారని అంతా ఎదురుచూశాం

ఎప్పటినుంచి అమలుచేస్తారో అన్నదాతలకు స్పష్టతనివ్వాలి

రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ధాన్యంపై 500 బోనస్ ఇవ్వాలి

ధాన్యం తడుస్తున్నది.. కొనండి

మాజీమంత్రి హరీశ్‌రావు



ఎమ్మెల్యేగా ప్రమాణం చేస్తున్న హరీశ్

హైదరాబాద్, డిసెంబర్ 9 (నమస్తే తెలంగాణ): తాము అధికారంలోకి వస్తే.. డిసెంబర్ 9న రైతులకు రైతుబంధు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, ఇచ్చిన మాట ప్రకారం రైతుబంధు ఎప్పట్నుంచి ఇస్తారో ప్రజలకు, రైతులకు స్పష్టత ఇవ్వాలని మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. తెలంగాణ మూడో శాసనసభ తొలిరోజు సమావేశం ముగిసిన అనంతరం ఆయన మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. 'ఎన్నికల ప్రచారం సందర్భంగా.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతుబంధు ప్రతి ఎకరాకు రూ.15వేలు ఇస్తామని చెప్పారు. అది కూడా డిసెంబర్ 9వ తేదీన › 2వ పేజీలో



ఐటీ దాడుల్లో పట్టుబడ్డ కట్టల కొద్దీ డబ్బు

## 290 కోట్ల నగదు పట్టివేత

ఐటీ దాడుల్లో భారీగా దొరకడం ఇదే ప్రథమం

నోట్లు లెక్కించలేక మిషన్ల మొరాయింపు

**ఒడిశాలో కాంగ్రెస్ ఎంపీ ధీరజ్ ప్రసాద్ సాహు, అతని బంధువులకు చెందిన మద్యం వ్యాపార సంస్థలపై జరిగిన ఐటీ దాడుల్లో శనివారం నాటి వరకు మొత్తం రూ.290 కోట్ల డబ్బు దొరికిందని.. తమ శాఖ దాడుల్లో ఒకేసారి ఇంత మొత్తం పట్టుబడటం దేశంలో మొదటిసారి అని ఐటీ డీజీ సంజయ్ బహదూర్ తెలిపారు.**

› 5


